క్లుప్తంగా

పనులు పరిశీలన



మొక్క నాటుతున్న ఎంపీడీవో రాము

గంగాధర: మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్యం, హరితహారం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను ఎంపీడీవో దమ్మని రాము ఎంపీవో గౌరు రమేశ్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. మధురానగర్‌లో పారిశుధ్య పనులను పరిశీలించి వెంకంపల్లి, కాసారం గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప్పరమల్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులున్నారు.

క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జమ్మికుంట: పేదలకు రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ జమ్మికుంట అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వొడితల ప్రణవ్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, మండల అధ్యక్షుడు వీరమనేని పరశురాంరావు, పాతకాల రమేశ్, రేవంత్, అరుణ్, రాచపల్లి సాగర్, వినయ్, శ్యామ్, బిజిగిరి శ్రీకాంత్, వొల్లా రవి, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం హర్షణీయమని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వలసాని సుమన్ అన్నారు. మంగళవారం మండల అధ్యక్షుడు అన్వేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చిత్రపటాలకు నాయకులు క్షీరాభిషేకం చేశారు. చిన్నాల శ్రీకాంత్, ఉమ్మడి సందీప్, పంజాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై సర్కారు వివక్ష



మాట్లాడుతున్న రమేశ్

గన్నేరువరం: విద్యార్థులపై వివక్ష చూపుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర సర్కార్ చిన్నచూపు చూస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్ అన్నారు. గునుకులకొండాపూర్ గ్రామంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రామారపు వెంకటేశ్, ముల్కల పవన్, నితిన్, గణేశ్, రేవత్, ప్రణీత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



గుంతలు తవ్వుతున్న జేసీబీ

మానకొండూర్ రూరల్: మండల కేంద్రంలోని కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారి ఆనుకొని సాయినగర్–1లో మంగళవారం డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సుడా పరిధిలో రూ.10లక్షల నిధులతో పనులు ప్రారంభించగా.. కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు అందిస్తాం



మాట్లాడుతున్న శ్రీనివాస్

జమ్మికుంట: జమ్మికుంట ప్రాంతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదలకు పంపిణీ చేయాలని, లేకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆక్రమించి పేదలకందిస్తామని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి ఇళ్లు నిర్మించి పంపిణీ చేయక నిరుపయోగంగా ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా పేదలకు పంపిణీ చేయలేదన్నారు. జమ్మికుంట, ఇల్లందకుంట మండల కార్యదర్శులు గజి అయిలయ్య, మాదారపు రత్నాకర్, నాయకులు బొజ్జం రామ్‌రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ షురూ

- 200 మందికి వర్క్ అడ్జస్ట్‌మెంట్



తరగతి గదుల్లో పాఠాలు వింటున్న విద్యార్థులు(ఫైల్)

కరీంనగర్: జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటుపై విద్యాశాఖ ప్రాథమికంగా కసరత్తు పూర్తి చేసింది. ఈమేరకు మంగళవారం ఎంఈవోల ద్వారా అదనంగా ఉన్న ఉపాధ్యాయుల జాబితా, అవసరం ఉన్న పాఠశాలలకు టీచర్లను సర్దుబాటు చేసే ప్రక్రియపై డీఈవో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ ద్వారా జిల్లావ్యాప్తంగా అదనంగా ఉన్న 200 మందికిపైగా ఉపాధ్యాయులకు సర్దుబాటు ప్రక్రియ బుధ, గురువారాల్లో చేపట్టనున్నారు. విద్యాశాఖ అధికారుల వివరాల ప్రకారం జిల్లాలో 200 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు అదనం (సర్‌ప్లస్)గా ఉన్నట్లు లెక్క తేల్చారు. మరోమారు నిర్ధారణకు క్షేత్రస్థాయిలో ఎంఈవోల నుంచి నివేదికలు తెప్పించుకుని అదనపు ఉపాధ్యాయుల తుది జాబితా రూపొందించి సర్దుబాటు ప్రక్రియ ముగించనున్నారు. జిల్లాలో విద్యాశాఖ పరిధిలో 651 పాఠశాలలు ఉండగా 3,890 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లోనే ఉపాధ్యాయుల సమస్య అధికంగా ఉంది. ఏకోపాధ్యాయ పాఠశాలలు 70కి పైగా ఉన్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన బడిబాట సందర్భంగా విద్యార్థుల ప్రవేశాలు అనుకున్న స్థాయిలో పెరిగాయి. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తి ఆధారంగా సర్దుబాటు ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

సర్దుబాటు ఇలా..

ఒక పంచాయతీ పరిధిలో టీచర్లు అవసరం లేకుంటే స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో సర్దుబాటు చేయాలి. అక్కడా అవసరం లేకుంటే మండల పరిధిలో, ఆ తర్వాత పక్క మండలంలో, అక్కడ అవసరం లేకుండా జిల్లా పరిధిలో సర్దుబాటు చేయాలని ప్రాథమిక నిబంధనలు విధించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతుల వరకు 1–10 మంది విద్యార్థులకు ఒక టీచర్, 11–60 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు, 61–90 మందికి ముగ్గురు, 91–120 మందికి నలుగురు, 121–150 మందికి ఐదుగురు, 151–200 మందికి ఆరుగురు, 201 నుంచి అంతకన్న ఎక్కువ మంది ఉంటే ప్రతీ 40 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7,8,9వ తరగతులకు సంబంధించి 1–20 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు టీచర్లు(ఒక లాంగ్వేజ్, నాన్ లాంగ్వేజ్), 21 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే నలుగురు టీచర్లు ఉండాల్సిందే. ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 1–220 మంది విద్యార్థులకు ఏడుగురు టీచర్లు (సబ్జెక్టుకు ఒకరు) ఉండాలి.

పాఠశాలల సంఖ్య, టీచర్ల వివరాలు ఇలా..

పాఠశాలలు	సంఖ్య	ఉపాధ్యాయులు
ఉన్నత	149	1,556
ప్రాథమికోన్నత	76	410
ప్రాథమిక	426	1,924
మొత్తం	651	3,890

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సర్దుబాటు



క్షేత్రస్థాయిలో ఎంతమంది ఉపాధ్యాయులు సర్‌ప్లస్‌గా ఉన్నారనేది నివేదికలు ఇవ్వాలని ఎంఈవోలను ఆదేశించాం. జాబితాలు అందజేశారు. సర్దుబాటు ప్రక్రియ నిబంధనల మేరకు జరుగుతుంది. తప్పుడు సమాచారం ఇస్తే సంబంధిత ఎంఈవోలనే బాధ్యులను చేస్తాం. రెండు రోజుల్లో సర్దుబాటు ప్రక్రియ పూర్తవుతుంది.

– శ్రీరాం మొండయ్య, డీఈవో



ఇల్లందకుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పారిశుధ్యం లోపించింది. విద్యార్థుల టాయిలెట్ల వద్ద, పాఠశాలకు వచ్చే దారిలో నీరు నిలువ ఉండి బురదమయంగా ఉంది. అసలే వర్షాకాలం.. నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశముంది. స్థానిక పంచాయతీ సరిగా శానిటేషన్ పనులు నిర్వహించక పోవడంతో పాఠశాలలో పారిశుధ్యం లోపించింది. అసలే అంటు వ్యాధులు విజృంభించే కాలం. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రాథమిక పాఠశాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాల్సిన అవసరముందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం.: 9849660330

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

విద్యార్థులకు వృత్తి నైపుణ్య తరగతులు



కుట్టు శిక్షణను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్/కొత్తపల్లి: బధిర విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇప్పిస్తూ భవిష్యత్‌లో వారు విభిన్న రంగాల్లో రాణించేలా చూస్తామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రేకుర్తిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించారు. బధిర విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను పరిశీలించారు. బధిర విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టుమిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ముగ్గురు ఒకేషనల్ టీచర్లను కేటాయించామని అన్నారు. విద్యార్థులతో ముందుగా పిల్లో కవర్, బ్యాగ్ వంటి సులువైన వస్తువులను కుట్టించడం నేర్పించాలని సూచించారు. బధిర విద్యార్థులతో సంభాషించే విధంగా 100 మందికి సైన్ లాంగ్వేజ్‌లో శిక్షణ ఇస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులను సందర్శించి వారి నోట్ పుస్తకాలు, చేతి రాతను పరిశీలించారు. ఇక్కడి సైన్స్ ప్రయోగశాలను ఆధునికంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారిణి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



మాట్లాడుతున్న డా.వెంకటేశ్వరరావు

జమ్మికుంట: పట్టణంలోని కేవీకేలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్‌లో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డా.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. భూమిలో అధిక రసాయనాల ఎరువులు వాడితే సూక్ష్మజీవులు నశించి నేల, మానవుల ఆరోగ్యం దెబ్బతిని వాతావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. కోఆర్డినేటర్ కుమార్, బీఆర్సీ ఇన్‌చార్జి మురళీధర్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

అధిక ఆదాయం వచ్చే పంటలు సాగు చేయాలి



మాట్లాడుతున్న శేఖర్

చిగురుమామిడి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ రైతు ఆదాయం ఎక్కువ వచ్చే పంటలను సాగు చేసి ఆర్థిక పరిపుష్టి సాధించాలని రాష్ట్ర హార్టికల్చర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.శేఖర్ అన్నారు. మంగళవారం సుందరగిరి రైతు వేదికలో ఉద్యానవన పంటలు ఆయిల్‌పామ్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్‌పామ్‌ను సాగు చేసుకుంటే అధిక దిగుబడి సాధించొచ్చన్నారు. హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ భారతీదేవి, జిల్లా ఉద్యానశాఖాధికారి కమలాకర్‌రెడ్డి, ఏవో రమశ్రీ, హెచ్‌వో మంజువాణి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

హుజూరాబాద్: పట్టణంలో నిర్మాణ దశలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బీజేపీ నాయకులు, దళిత ఎస్సీ నాయకులతో కలిసి పరిశీలించారు. గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 2018లో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిస్తే.. నేటికీ నిర్మాణ పనులు పూర్తి కాలేదన్నారు. తూర్పాటి రాజు, రావుల వేణు, పైళ్ల వెంకట్‌రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, యాళ్ల సంజీవరెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

20న ప్రత్యేక ఆర్టీసీ బస్సు

హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణ, జమ్మికుంట మండలంలోని ప్రయాణికుల సౌలభ్యం కోసం ఈనెల 20న మల్లూరు, మేడారం, రామప్ప, లక్నవరం వెళ్లేవారి కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సు నడపనున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టికెట్ ధర పెద్దలకు రూ.800, పిల్లలకు రూ.430గా నిర్ణయించినట్లు, 9959225924, 9866117385, 9247159535, 9177324963 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆరోపణలు చేస్తే ఊరుకోం

జమ్మికుంట రూరల్: కోరపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య గ్రామంలో కొందరు వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వారిపై పరువు నష్టం దావా వేస్తానని పేర్కొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

చొప్పదండి: కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొలిమికుంట గ్రామంలో పల్లెపల్లెకు కాంగ్రెస్ జెండా, సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ముఖ్య కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొత్తూరి మహేశ్, గుర్రం రాజేందర్‌రెడ్డి, సత్తు శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, గంగయ్యగౌడ్, చందు, రాజేశం, రంగన్న, కృష్ణహరి, అశోక్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అగ్ర వర్ణాలకు లాభం చేకూర్చేలా చట్టాలు

హుజూరాబాద్: దేశంలోని అగ్ర వర్ణాలకు లాభం చేకూర్చేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చట్టాలను చేసిందని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అగ్ర వర్ణాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నష్టం జరుగుతుందన్నారు. సేవ్ ద ట్రీ గౌరవ అధ్యక్షుడు సాదుల రవీంద్ర బాబు, నాయకులు వేల్పుల రత్నం, రామ్‌శంకర్ గౌడ్, వీరస్వామి, మార్త రవీందర్, ఐలయ్య, కొలిపాక సారయ్య తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

హుజూరాబాద్‌రూరల్: రాంపూర్ గ్రామానికి చెందిన మూశం కొంరమ్మ(80) అనే వృద్ధురాలు చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. పోలీసులు, గ్రామస్తుల వివరాల ప్రకారం.. కొంరమ్మ కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. తన సొంత పనులు చేసుకునేందుకు ఆరోగ్యం సహకరించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మరుగుదొడ్లను శుభ్రం చేసే మందును తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి కుమారుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో డా.బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో దూరవిద్య డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ డా.రమేశ్, కోఆర్డినేటర్ డా.రాజేంద్రం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ ప్రవేశాలకు ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫీజు చెల్లించాలన్నారు.

పాఠశాలల సందర్శన

శంకరపట్నం: ఏరడపల్లి ప్రభుత్వ పాఠశాలలను వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి మంగళవారం సందర్శించారు. జిల్లాపరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

వీణవంక: పోలీస్ స్టేషన్‌ను కరీంనగర్ డీసీపీ భీం రావు మంగళవారం తనిఖీ చేశారు. ఠాణాలోని పరిసరాలను పరిశీలించారు. రికార్డులను చూశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఐ లక్ష్మినారాయణ, ఎస్సై ఆవుల తిరుపతి, సిబ్బంది ఉన్నారు.

రుణమాఫీ చేయడంలో విఫలం

వీణవంక: రుణమాఫీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండల రైతు సంఘం నాయకుడు నీల పున్నంచందర్ అన్నారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించి చేతులెత్తేసిందని, రైతులను నట్టేట ముంచిందన్నారు.

దీక్ష విరమించేది లేదు

వీణవంక: ఇసుక లారీల మీద ఉపాధి కల్పించేవరకు దీక్ష విరమించేది లేదని హిమ్మత్‌నగర్ గ్రామస్తులు స్పష్టం చేశారు. గ్రామంలో గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్ష ఆరో రోజుకు చేరింది. ఇసుక లారీల మీద తాటిపత్రులు కప్పుతూ కొండపాక గ్రామం వారు ఉపాధి పొందుతున్నారని, కానీ హిమ్మత్‌నగర్ గ్రామస్తులకు మాత్రం ఉపాధి కల్పించడం లేదని వాపోయారు. గెల్లు మల్లయ్య, నల్ల రవీందర్‌రెడ్డి, నల్ల తిరుపతిరెడ్డి, మ్యాక సమ్మయ్య, మారం తిరుపతిరెడ్డి, నల్ల కొండాల్‌రెడ్డి, గుంపుల గట్టయ్య, లకోట వెంకన్న, భాస్కర్‌రెడ్డి, గెల్లు రమేశ్ ఉన్నారు.

సాక్షి ఎఫెక్ట్

మిడిల్ పోల్ ఏర్పాటు



సాక్షి స్పందన

మానకొండూర్: గంగిపల్లి గ్రామ శివారులో కెనాల్‌పల్లి వద్ద విద్యుత్ లూజ్ లైన్ల సమస్య ఉందని సాక్షి దినపత్రికలో ప్రచురితం కాగా.. స్పందించిన చెంజర్ల సబ్ స్టేషన్ ఏఈ లక్ష్మణమూర్తి వెంటనే మిడిల్ పోల్ ఏర్పాటు చేశారు.

అవినీతిపై విచారణ చేపట్టాలి

సైదాపూర్: వెన్కెపల్లి విశాల సహకార సంఘంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా నాయకుడు బత్తుల బాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. రైతుల రక్తాన్ని తాగుతున్న సహకార సంఘం సీఈవో శ్రీధర్, సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. కళ్యాణ్, అనిల్, రాజేశం, కొమురయ్య, శ్రీనివాస్, రవి, సమ్మయ్య ఉన్నారు.

స్థల దాతలకు సన్మానం

సైదాపూర్: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీకి వెంకటేశ్వర్లపల్లి శివారులో ఉచితంగా 5 గుంటల స్థలం ఇచ్చిన దాతలు గాజవేని రాములు, గాజవేని నర్సయ్యను చైర్మన్ దొంత సుధాకర్ మంగళవారం సన్మానించారు. మండలానికి మంజూరైన మార్కెట్ కమిటీ భవన నిర్మాణానికి వెంకటేశ్వర్లపల్లి పరిధిలోని ఐదెకరాల స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు కేటాయించారు. దానికి దారి లేకపోవడంతో చైర్మన్ సుధాకర్ రైతులతో దారికి స్థలం ఇవ్వాలని కోరిన మేరకు ఉచితంగా ఐదు గుంటల స్థలమిచ్చారు.

స్వచ్ఛతపై సర్వే



ఇల్లందకుంటలో సర్వే చేస్తున్న బృందం

ఇల్లందకుంట: స్వచ్ఛ సర్వేక్షణ్–2025లో భాగంగా గ్రామ పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వ బృందం సర్వే చేపట్టింది. అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంతోపాటు సిరిసేడు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ రమేశ్, అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సూపర్‌వైజర్ రాణి పర్యవేక్షించారు. చెత్త సేకరణ తీరు, పారిశుధ్య సిబ్బంది చెత్త తరలింపు, ప్రభుత్వ సంస్థల పనితీరు తదితర అంశాలపై ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఎంపీడీవో పుల్లయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు, రమేశ్ రాణి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతులకు కృషి



ఇందుర్తిలో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సభ్యత్వం ఇస్తున్న బాల్‌రెడ్డి

చిగురుమామిడి: రానున్న రోజుల్లో ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతుల కోసం కృషి చేస్తున్నట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దుబ్బాక బాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఇందుర్తి, నవాబుపేట్, సుందరగిరి పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇనుగాల లింగారెడ్డి, మలినాథశాస్త్రి, శంకర్, ఓదెల్‌కుమార్, అనిల్, రఘుపతిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రామ్‌కిరణ్, తిరుపతినాయక్, శివరాం పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ఇల్లందకుంట: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు ఐహెచ్‌సీ ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో ఐసీటీఎస్ విభాగం బీపీ, షుగర్, టీబీ, హెచ్ఐవీ, హెపటైటిస్‌బీ వంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. లెప్రసీ ఆఫీసర్ డా.నిక్కత్‌ఫిర్దోస్, డా.కళ్యాణి, డా.హిమజ, సీహెచ్‌వో శ్యామల, విజయశ్రీ, బాలశౌరి, శ్రీనివాస్, రోజారాణి, సునీత, అజీజ్, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న కృష్ణప్రసాద్

జమ్మికుంట: వర్షాకాలంలో సీజనల్ వాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీహెచ్‌ఎస్ కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీకాంత్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

మానకొండూర్: గంగిపల్లి గ్రామంలో ప్రాథమిక గొర్ల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు జిల్లాల పరశురాములు ఆధ్వర్యంలో గొర్రెలు, మేకల సంరక్షణ వ్యాధుల నివారణపై గొర్ల కాపరులకు మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లా ప్రాంతీయ పశు వైద్య శిక్షణ కేంద్రం డాక్టర్ సాయిచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సరైన సమయంలో టీకాలు వేస్తూ జీవాలను కాపాడుకోవాలని సూచించారు. డాక్టర్ అరవిందరెడ్డి, పచ్చునూరు శాఖ, మండల పశు వైద్య అధికారి డాక్టర్ సుస్మితరెడ్డి, సిబ్బంది డాక్టర్ బీర్ల కనకయ్య, సందబోయిన ప్రసాద్‌యాదవ్, జెట్టి కొమురెల్లియాదవ్, చౌదరి ఐలయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాలం చెల్లిన మందుల పంపిణీపై చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట: జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఐదు నెలల గర్భిణికి ఫార్మసిస్టులు, సిబ్బంది కాలం చెల్లిన మందుల అందజేతపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తన్నీరు హరీశ్‌రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు హరీశ్‌వర్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటి పన్ను వసూలు చేయాలి

జమ్మికుంట రూరల్: గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని డీపీవో జగదీశ్వర్ అన్నారు. మంగళవారం వావిలాల గ్రామ పంచాయతీ పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీపీఎం ప్రసాద్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక

మానకొండూర్: జిల్లా సైన్స్ మ్యూజియం కరీంనగర్‌లో జరిగిన జిల్లాస్థాయి కామిక్ రైటింగ్ కాంపిటిషన్‌లో పోచంపల్లి మోడల్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని మధుప్రియ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య, సెక్టోరల్ ఆఫీసర్ ఆశోక్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు.

ఆలయంలో గోరింటాకు మహోత్సవం



చొప్పదండి: పట్టణ శివారులోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మంగళవారం ఆషాఢ మాసం పురస్కరించుకొని గోరింటాకు ఉత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు రిటర్న్ గిఫ్టులు అందించారు. అర్చకులు సింహాచలం జగన్‌మోహన్‌స్వామి, నవ్య కుమార్, గుర్రం ఆనందరెడ్డి, దండె రమాదేవి, గుర్రం జయప్రద, గుర్రం విజయలక్ష్మి, గుర్రం అరుణ, డోలక్ రాజు, సిరిపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.